క్లుప్తంగా

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ


కాకినాడ రూరల్ మండల తహసీల్దార్ విజయ్ ప్రసాద్

కాకినాడ రూరల్: రూరల్ మండల తహసీల్దార్‌గా బి.విజయ్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు బదిలీలలో భాగంగా విజయ్ ప్రసాద్ గూడురు నుంచి వచ్చారు. ఇప్పటి వరకు పనిచేసిన మురార్జీ ఏలూరు అర్బన్‌కు బదిలీపై వెళ్లారు.

కరపకు రామకోటేశ్వరరావు



కరప: మండల తహసీల్దార్‌గా వాసిరెడ్డి రామకోటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన పి.శ్రీనివాసరావు కాకినాడ కలెక్టరేట్‌లోని మెజిస్టీరియల్ సెక్షన్‌కు బదిలీకాగా, ఆయన స్థానంలో కృష్ణా జిల్లాలోని కృత్తివెన్ను మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న రామకోటేశ్వరరావు బదిలీపై వచ్చారు.

హైదరాబాద్ వెళ్లి పింఛన్ అందజేత


హైదరాబాద్‌లో లబ్ధిదారుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నాగబాబు

కాకినాడ రూరల్: హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న ఓ రోగికి ఈ నెల పెన్షన్‌ను అందజేసి స్థానిక వలంటీర్ తన ఉదారతను, వృత్తిలో నిబద్ధతను, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన అప్పికొండ రాజేశ్వరి డయాలిసిస్ నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారు. పింఛను కోసం ఆమె రాలేని పరిస్థితి నెలకొంది. దీంతో సర్పంచ్ సత్యనారాయణ సహకారంతో వలంటీరు కోడి నాగబాబు హైదరాబాద్ వెళ్లి నిమ్స్‌లో గురువారం పెన్షన్ అందజేశాడు. దీంతో ఆమె చాలా సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం జగన్ చలవతోనే తన వద్దకు వలంటీరు వచ్చి పింఛన్ సొమ్ము అందజేశారని తెలియజేసింది. సర్పంచ్ సత్యనారాయణకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

అప్పనపల్లి సేవలు చిరస్మరణీయం

కరప: మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అప్పనపల్లి ఉమామహేశ్వరరావు చిరస్మరణీయుడని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు అన్నారు. వేములవాడలో శుక్రవారం మాజీ ఎంపీపీ అప్పనపల్లి 74వ జయంతి నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. మాజీ ఎంపీపీ కె.సీతామహాలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు పాలిక సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల రక్షణకే న్యాయ స్థానాలు

కాకినాడ రూరల్: పేదలకు రక్షణగా న్యాయ స్థానాలు నిలుస్తున్నాయని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సత్వర న్యాయం అనే లక్ష్యంతో న్యాయ సేవ అధికార సంస్థ చేయూతనిస్తుందన్నారు. మహిళలు, దివ్యాంగులు, పిల్లలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు ఉచిత న్యాయం పొందేందుకు అర్హులన్నారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సమావేశం


విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం

బాలాజీచెరువు: జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంక్షేమ సంఘ సమావేశం గురువారం గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. సంఘ అధ్యక్షులు ఎం.సంజయశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెన్షనర్ల సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు. నివేదికను సంఘ ప్రధాన కార్యదర్శి సలాది సాయి సత్యనారాయణ వివరించారు. అనంతరం సీనియర్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గట్టి రామారావు, సత్యనారాయణ, రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఏపీఎస్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఎస్పీలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శుక్రవారం గణితంపై శిక్షణ తరగతి నిర్వహించారు. ఐసీటీ అండ్ సిములేషన్స్‌పై నిర్వహించిన శిక్షణకు కోర్సు డైరెక్టరుగా ఎంఈఓ గణేష్‌బాబు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా డీవైఈఓ ఆర్‌జేడీ రాజు, ఎస్ఎస్ఏ ఏఎంఓ రామారెడ్డి, స్టేట్ రిసోర్స్ పర్సన్ రవిశంకర్, ఎంఈఓ 2 ఏసుబాబు పాల్గొని ఉపాధ్యాయులకు పలు సలహాలు ఇచ్చారు. శిక్షణలో ఐసీటీని ఉపయోగించి గణితాన్ని బోధించే వివిధ ప్రక్రియలను తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గాయత్రి, మ్యాథ్స్ టీచర్ జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి విద్యుత్ సరఫరా

- నేమాం, తిమ్మాపురం కాలనీల్లో రూ.5.5 కోట్లతో సబ్ స్టేషన్లు
- ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ గీత


తిమ్మాపురం జగనన్న కాలనీలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ గీత

కాకినాడ రూరల్: పేదల ఇళ్ల పథకం కింద మండలంలో నేమాం, తిమ్మాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. రెండు గ్రామాల పరిధిలో జగనన్న కాలనీలలో సుమారు రూ.5.5 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలకు సుమారు 33 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. గ్రామాలను తలపించేలా జగనన్న కాలనీలో అందంగా రూపుదిద్దుకున్నాయన్నారు. పేదలను లక్షాధికారులుగా చేయడంతో పాటు ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి సీఎం జగన్ అందిస్తున్నారన్నారు. పేదల బాగు కోసం పని చేసే సీఎంను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల ఆర్థిక పరిస్థితి మెరుగైందన్నారు. రాష్ట్రంలో సుమారు 33 లక్షల మందికి ఇళ్ల స్థలాలను ఇవ్వడంతో పాటు కాలనీలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, రామదేవు చిన్నా, సీనియర్ నాయకుడు గోపుశెట్టి బాబ్జీ, వైస్ ఎంపీపీ బందిలి వీరీష, ఎంపీటీసీ ముద్దన వెంకట్రాజు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన

నేమాం 3, 4 లే అవుట్లలో ఇంటింటికీ కుళాయి కనెక్షన కోసం వాటర్ ట్యాంకు, పైప్‌లైన్ పనుల కోసం రూ.11.16 కోట్ల నిధులు, తిమ్మాపురం జగనన్న కాలనీలో రూ.2.67 కోట్లతో నిర్మించబోయే వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ వంగా గీత శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలలో విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

9 నుంచి కొమరగిరి సైట్ విజిట్


కొమరగిరి లే అవుట్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తదితరులు

- ఇళ్ల ప్రగతిపై లబ్ధిదారులకు అవగాహన
- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

కాకినాడ: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో సుమారు 360 ఎకరాల కొమరగిరి లే అవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని చూపించేందుకు ఈ నెల 9వ తేదీ నుంచి లబ్ధిదారులను బస్సుల్లో ఆ ప్రాంతానికి తీసుకువెళ్లనున్నట్టు ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. భవిష్యత్‌లో కొమరగిరి గొప్ప టౌన్‌షిప్ కానున్న నేపథ్యంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే ద్వారంపూడి శుక్రవారం హౌసింగ్ అధికారులతో కలిసి లేఅవుట్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. రాష్ట్రంలోని అతి పెద్ద లే అవుట్లలో కొమరగిరి కూడా ఒకటని ద్వారంపూడి అన్నారు. ఇక్కడ 16 వేల మందికి పట్టాలు ఇవ్వగా 14 వేల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో 9,400 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు అక్కడ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సబ్‌స్టేషన్ సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఆ ప్రాంతం మున్సిపాలిటీగా అవతరించే అవకాశం ఉంటుందన్నారు. ఈ లే అవుట్‌లో జరుగుతున్న నిర్మాణ ప్రగతిని ప్రజలు స్వయంగా చూసి అవగాహన పెంచుకునేందుకు బస్సులు ఏర్పాటు చేసి రోజుకు రెండు నుంచి మూడువేల మందిని అక్కడకు తీసుకువెళ్లనున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. కొమరగిరి–2, కొత్తపల్లి లేఅవుట్లను కూడా ప్రజలకు చూపిస్తామన్నారు. ఆయన వెంట గృహ నిర్మాణశాఖ ఇన్‌చార్జి ఈఈ కె.సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, నాయకులు జేడీ పవన్‌కుమార్, గద్దేపల్లి దాసు తదితరులు ఉన్నారు.

ప్రజలకు చేరువగా 'సచివాలయ' సేవలు

- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువగా, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రామకృష్ణారావుపేటలో 32, 33 డివిజన్లకు సంబంధించి రూ.1.10 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన సచివాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ద్వారంపూడి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె భవనాల్లో ప్రజలకు దూరంగా ఉన్న సచివాలయానికి సొంత భవనాన్ని సమకూర్చే లక్ష్యంతోనే కార్పొరేషన్ సాధారణ నిధులతో నూతన సచివాలయానికి శంకుస్థాపన చేశామన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 32వ సచివాలయం, మొదటి అంతస్తులో 33 సచివాలయం, ఆ పైన కమ్యూనిటీ హాలును నిర్మించాలని ప్రతిపాదించామన్నారు. పనులను మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాషా, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు రెహ్మాన్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ రొక్కళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

కమిషనర్, ఈఆర్వో వెంకటరావు



కాకినాడ: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సెక్టోరల్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం, అవసరాలను గుర్తించడం, సదుపాయాలు కల్పించడంలో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ఆయా సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్‌స్టేషన్లలో వాస్తవ పరిస్థితిని స్వయంగా పరిశీలించి అక్కడ సదుపాయాల కొరత ఉంటే తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరు, మాక్‌పోల్ నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో పలువురు సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

చేసిన సేవలతో గుర్తింపు


వరహాలయ్యను సత్కరిస్తున్న ఆర్డీవో కిశోర్, సిబ్బంది

కాకినాడ సిటీ: ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారిగా పని చేస్తూ ఎన్నికల బదిలీల నేపథ్యంలో ఏలూరు జిల్లా భీమడోలు తహసీల్దార్‌గా బదిలీపై వెళ్తున్న జి.వరహాలయ్యను ఆర్డీవో ఇట్ల కిశోర్, కార్యాలయ సిబ్బంది సత్కరించారు. డివిజన్‌లో రెవెన్యూ కార్యకలాపాలలో, జగనన్న శాశ్వత భూహక్కు రీ సర్వేకు సంబంధించి మెరుగైన ప్రగతిని చూపిన వరహాలయ్య సేవలను కొనియాడారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు విశ్రాంత ఉద్యోగి ఆర్థిక సాయం


కరపలో బాధితురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్

కరప: గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు విశ్రాంత డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వి.శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన బుద్ధాల సత్యనారాయణ దీర్ఘకాలిక వ్యాధితోను, ఉప్పలపాటి అనసూయ ఆర్థిక ఇబ్బందులతో కాలుకు శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు బాధితుల ఆర్థిక పరిస్థితిని, వాళ్ల అనారోగ్య స్థితిని విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్‌కు వివరించారు. శ్రీనివాస్ స్పందించి సత్యనారాయణకు రూ.6 వేలు, అనసూయకు రూ.10 వేలు వంతున శుక్రవారం కరపలో ఆర్థిక సాయం అందించారు.

జేసీకి ఎంపీ గీత అభినందనలు



కాకినాడ సిటీ: జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్యను శుక్రవారం కలెక్టరేట్‌లో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


వీఆర్వోలు ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ ప్రవీణ్ ఆదిత్య

కాకినాడ సిటీ: కొత్త జేసీ ప్రవీణ్ ఆదిత్యను జిల్లా వీఆర్వోల సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారు ముద్రించిన రాష్ట్ర సంఘం క్యాలెండర్‌ను జేసీ ఆవిష్కరించారు. వీఆర్వోలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని జేసీ పేర్కొన్నారు. ఏపీఐ ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్‌ను పారదర్శకంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే సంబంధిత గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే నేరుగా కొత్తగా చేరిన తహసీల్దార్‌ల దృష్టికి తీసుకువస్తే తానే వీఆర్వోలతో మాట్లాడతానన్నారు. జేసీ ప్రవీణ్ ఆదిత్యను కలిసిన వారిలో సంఘం జిల్లా నాయకులు కేవీ సత్యనారాయణ, ఏఎస్‌వీ తమ్మన్నదొర, పి నాగేశ్వరరావు, శేఖర్, పీవీవీ తాతారావు, బాపూజీ, రామకృష్ణ, కిషోర్, టి.దుర్గాప్రసాద్, శేషగిరిరావు, శ్రీదేవి, సత్యవేణి పాల్గొన్నారు.


'సిద్ధం' సభకు తరలి వెళ్దాం

బీసీసెల్ అధ్యక్షుడు రాజబాబు


అల్లి రాజబాబు

కాకినాడ: ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం జరగనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం సభకు బీసీలంతా తరలి రావాలని ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల బీసీ సెల్ ప్రాంతీయ సమన్వయకర్త అల్లి రాజబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం బీసీల కోసం 102 హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. పైగా బీసీల్లోని మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులు, ఇతర వర్గాలను అత్యంత చులకనగా చూస్తూ పరుషపదజాలంతో చేసిన విమర్శలు ఆయన గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బీసీలంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్

బాలాజీచెరువు: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని స్కూల్స్ స్పోర్ట్స్ కార్యదర్శి పీవీవీ ఎస్‌వీ ప్రసాద్ పేర్కొన్నారు. శాంతినగర్ శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం ఏజీఎం సురేష్, ఆర్ఐ గోపినాథ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ముందుకు శాంతి కేతనాన్ని ఎగరవేసి మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడలలో పాల్గొనాలని, తద్వారా ఏకాగ్రత కలుగుతుందన్నారు. చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి ప్రసంసాపత్రాలు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుల్తాన, శైలజ, జయశ్రీ, యశోద, విశ్వప్రియ పాల్గొన్నారు.

వేళంగిలో మార్కెట్ యార్డ్ చెక్‌పోస్ట్

కరప: మండలం వేళంగిలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్ చెక్‌పోస్ట్‌ను శుక్రవారం కరప వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్నాసుల సీతారామాంజనేయులు ప్రారంభించారు. ఈ చెక్‌పోస్ట్ ద్వారా కరప వ్యవసాయమార్కెట్ కమిటీ పరిధిలోని వేళంగి పరిసర గ్రామాల నుంచి ఆదాయం సమకూరుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఎస్సీ హాస్టల్ అభివృద్ధికి కృషి

- సొంత నిధులతో ఒక గదిని నిర్మిస్తా
- ఎమ్మెల్యే ద్వారంపూడి హామీ


వసతి గృహాన్ని సందర్శించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: కాకినాడ బాలాజీచెరువు సెంటర్ సమీపంలోని అంబేద్కర్ ఎస్సీ వసతిగృహం (డిగ్రీ విద్యార్థులు) అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడతానని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన హాస్టళ్లను సందర్శించారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగితో పాటు ఎంతోమంది ప్రముఖులు ఇక్కడి హాస్టల్‌లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని, అటువంటి చరిత్ర కలిగిన వసతి గృహం మరింత అభివృద్ధి జరిగేలా సహకరిస్తానన్నారు. ఇప్పటికే ఎంపీ నిధులతో పాటు ఎమ్మెల్యే అభివృద్ధి నిధులను కూడా వెచ్చించి అభివృద్ధి చేసేందుకు సంకల్పించామన్నారు. శిథిలావస్థకు చేరిన గదులను పునర్నిర్మించడంతో పాటు ఆధునిక హంగులతో డైనింగ్ హాల్ నిర్మాణం కూడా చేపట్టామన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు కొంతమంది దాతల సహకారాన్ని కూడా తీసుకుని అత్యంత అధునాతనంగా వసతి గృహాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. హాస్టల్‌లో ఒక గదిని సకల సౌకర్యాలతో సొంత ఖర్చులతో నిర్మిస్తానని ఎమ్మెల్యే ద్వారంపూడి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో కనీసం మూడు అంతస్తుల్లో భవనం రూపుదిద్దుకునేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎస్సీ నాయకులు పిల్లి రామారావు, కింగ్ కుమార్‌బాబు, రామేశ్వరరావు, విజయ్‌శేఖర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

- కమిషనర్‌గా వెంకటరావు బాధ్యతల స్వీకరణ


కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న నాగనరసింహారావు తదితర అధికారులు

కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా జె.వెంకటరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు నుంచి ఉదయం 10 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా డీఆర్వోగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. తొలుత ఆయన బాలాత్రిపురసుందరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ప్రస్తుత కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

అధికారుల సమన్వయంతో..

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ వెంకటరావు పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తనపై మరింత ప్రధాన బాధ్యత ఉందన్నారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, ఈఈ మాధవి, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఉద్యాన సహాయ సంచాలకుడు టీవీ శిరిల్, ఏవో శిరీష్, మెప్మా సిటీమిషన్ మేనేజర్ డేగల వెంకటరాజు, పలువురు డిఈలు, ఏఈలు, వివిధ విభాగాధిపతులు, సూపరింటెండెంట్లు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

- రూ.10 కోట్ల పనులపై నివేదిక
- ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.15 వేల జరిమానా


ప్రజావేదికలో పాల్గొన్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి, అంబుడ్స్‌మెన్ జ్యోతి తదితరులు

కాకినాడ రూరల్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలో 2022–23లో చేపట్టిన పనులకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఉపాధి పథకం కింద 866 పనులు, పీఆర్ కింద 50, ఆర్‌డబ్ల్యూఎస్ కింద 8 పనులకు సంబంధించి కూలీలకు రూ.6 కోట్లు, మెటీరిల్‌కు రూ.4 కోట్లు కలిపి రూ.10 కోట్ల వ్యయానికి సంబంధించి సామాజిక తనిఖీ సిబ్బంది గ్రామాలలో పరిశీలించి వివరాలను ప్రజావేదికలో నివేదించారు. డ్వామా పీడీ వెంకటలక్ష్మి, అంబుడ్స్‌మెన్ జ్యోతి, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, క్వాలిటీ కంట్రోల్ డీఈ సంతోష్‌కుమార్, ఏపీఓ రాజేష్, రవిశంకర్, జూనియస్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్వేత, బాలాజీ, ఏపీఓ కొండలరావు హాజరయ్యారు. నివేదిక ఆధారంగా పలు గ్రామాలలో అవకతవకలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.15 వేలు జరిమానా విధించారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం


కొరిపల్లి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కరప: మండలం కొరిపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కాకినాడ డివిజనల్, మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ గతేడాది నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో వైద్యం చేయించుకున్న వారిని కలసి, వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, తిరిగి వైద్య శిబిరానికి తీసుకువచ్చి వైద్యసేవలందిస్తున్నట్టు తెలిపారు. వీరితోపాటు కొత్తవారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చామన్నారు. శిబిరానికి 316 మంది రాగా డివిజనల్ వైద్యాధికారి శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో వైద్యులు హిమబిందు, శిరీష, ధీరజ్, రజిత, యాంజిలిన్ రోగులను పరీక్షించారు. వైద్యసిబ్బంది వై.రత్నకుమారి, టీబీటీ సుందరి, కె.గోపి, జీవీవీ సూర్యనారాయణ తదితరులు డెంగీ, మలేరియా, బీపీ, షుగర్, హెచ్‌బీ తదితర పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు.

ఎలుకలను సామూహికంగా నిర్మూలించాలి


రైతులకు ఎలుకల మందు అందజేస్తున్న సర్పంచ్ ఆశాజ్యోతి, ఎంపీఓ రాజేష్

కరప: రబీలో ఎలుకల బెడద నుంచి పంటను రక్షించేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎలుకల మందుతో సామూహికంగా నివారణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ సాదే ఆశాజ్యోతి సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం రైతులకు ఉచిత ఎలుకల మందును అందజేశారు. ఎంఏఓ ఏవీ రాజేష్ మాట్లాడుతూ ఎలుకల నిర్మూలనకు మండలానికి 26 కిలోల బ్రోమోడయోలిన్ మందు వచ్చిందని, ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందజేసేందుకు అన్నిచర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లోని రైతులు సామూహికంగా ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 96 గ్రాముల నూకలు, రెండు గ్రాముల బ్రోమోడయోలిన్ మందు, రెండు గ్రాముల మంచినూనె వంతున రైతుల సమక్షంలో ఎలా కలపాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అనంతరం రైతులను పొలం గట్లవద్దకు తీసుకెళ్లి, ఎలుకల మందు కలిపిన నూకల పొట్లాలను ఎలుకల బొరియలవద్ద పెట్టి, రైతులకు అవగాహన కల్పించారు.

నిబంధనలు మీరితే జరిమానా

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం నుంచి ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే రూ.వెయ్యి జరిమానా విధిస్తున్నట్లు జిల్లా రవాణశాఖాధికారి ఎ.మోహన్ శుక్రవారం తెలిపారు. అలాగే కారులో సీటు బెల్టు లేకుండా ప్రయాణించినా ఇదే జరిమాన వర్తిస్తుందని, రవాణాశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపడతారన్నారు. ఈ విషయాన్ని వాహన చోదకులు గమనించి నిబంధనలు పాటించాలని కోరారు.